17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం | 31 మే 2024 | పేజీలు 9


# అమిత్‌షాకి ఘనస్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు ఘన స్వాగతం లభించింది. చివర ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని కుటుంబ సమేతంగా గురువారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ పుష్పగుచ్ఛని అందించి ఘన స్వాగతం పలికారు. ఆయనతోపాటు బిజెపి నాయకులు ఉన్నారు.


కేంద్రమంత్రి అమిత్ షాకి పుష్పగుచ్చాన్ని అందిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాద్

# అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం విజయవంతం




**శ్రీహరికోట, మేజర్‌న్యూస్:**

శ్రీహరికోటలోని ప్రైవేట్ రాకెట్ ప్రయోగ వేదికపై నుండి ఈ రోజు ఉదయం 7 గంటల 15 నిమిషాలకు అగ్నిబాన్ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా ప్రయోగించారు. ఈ ప్రయోగ విజయంతో ప్రైవేటు రాకెట్ ప్రయోగాల పరంపర మొదలైంది. అనేక సాంకేతిక సమస్యలతో నాలుగుసార్లు వాయిదా పడిన అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం ఐదో సారి నేడు విజయవంతంగా ప్రయోగించబడింది. శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి అగ్నిబాణ్ ర్యాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించడంతో ఇక నుంచి ప్రైవేటు రాకెట్ల ప్రయోగాల పరంపర మొదలైనట్టేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పాల ధరల కోత... దాణా ధరల మోత...





ధనార్జనే ధ్యేయం.... అధిక ధరలంటూ వలవేశారు... అలవాటు చేశారు... సమయం వచ్చింది.... విశ్వరూపం చూపారు....ప్రైవేట్ డైరీలు రెచ్చిపోయాయి... పాల ధర భారీగా కోత విధించారు.... దాణా ధర అమాంతం పెంచేశారు. బలవంతంగా రైతుకు అంటగడుతున్నారు.. కొత్త రైతుల వద్ద పాల సేకరణ వద్దంటున్నారు... పాడి రైతును కోలుకోలేని దెబ్బతీశారు..ప్రభుత్వ పర్యవేక్షణ లోపం...పట్టించుకోని పశుసంవర్ధక శాఖ నిర్లక్ష్యం... పాడి రైతు తీవ్రంగా నష్టపోవాల్సిన దుస్థితి దాపురించింది.

**ప్రయివేట్ డైరీల దోపిడీ... తీవ్రంగా నష్టపోతున్న పాడి రైతులు**

**కొత్త రైతుల నుండి పాలు సేకరించ వద్దు... డైరీ యాజమాన్యాల హుకుం**

**పట్టించుకోని పశుసంవర్ధక శాఖ... కొరవడిన ప్రభుత్వ పర్యవేక్షణ**

**లబోదిబో మంటున్న పాడి రైతులు**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలం జిల్లాలోని అత్యధిక పాల ఉత్పత్తి చేస్తున్న మండలం. సుమారు లక్ష పాడి పశువులు ఉన్నాయి. 80 శాతం మంది రైతులు పాడి పోషణే జీవనాధారంగా బతుకుతున్నారు సుమారు రెండున్నర లక్ష నుంచి 3లక్షల లీటర్ల పాల దిగుబడులు వస్తున్నాయి. ఇదే అదునుగా ప్రైవేటు పాల డైరీలు రెచ్చిపోతున్నాయి. పుట్టగొడుగుల్లా సేకరణ కేంద్రాలు నెలకొల్పాయి. ఏజెంట్లు నియమించి పాల సేకరణ కేంద్రాల ద్వారా అధిక మొత్తంలో పాలు సేకరిస్తున్నారు.మొదట్లో అధిక ధరలు అంటూ ధరలు పెంచారు.తమవైపు తిప్పుకున్నారు. రైతులకు అలవాటు చేశారు. అదను చూశారు. విశ్వరూపం చూపించారు. వేసవికాలంలో తీవ్రత పశు గ్రాస కొరత ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో పాల దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. భారీగా పాల ఉత్పత్తి తగ్గుతుంది. ఈ తరుణంలో పాల ధరలు ప్రతి ఏటా ఈ సీజన్‌లో పెరుగుతాయి. అయితే ఇందుకు భిన్నంగా ప్రయివేట్ డైరీలు కుమ్మక్కయ్యాయి. ధరలను భారీగా కోత కోశాయి. గతంలో పాల వెన్న శాతాన్ని బట్టి 35 నుండి 45 రూపాయలు దాకా ఇచ్చేవారు. ప్రస్తుతం లీటర్ ధర రూ.24ల నుండి రూ.34ల లోపు కొనుగోలు చేస్తున్నారు. నెల ముందు రూ.45యల దాకా కొనుగోలు చేసేవారు. అయితే ప్రస్తుతం లీటర్ పాల ధరను భారీగా తగ్గించడంపై పాడి రైతులు మండిపడుతున్నారు.వేసవికాలంలో పాడి పోషణ రైతుకు తలకు మించిన భారంగా మారింది. మేత లేక దాణా పైనే ఆధారపడి పశుపోషణ చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో పాల ధరలు డైరీ

మిగతా 2లో

# టెన్షన్... టెన్షన్... హైపర్ టెన్షన్...

**ఓట్ల లెక్కింపు గడువు దగ్గర పడుతుండడం... అభ్యర్థులకు కౌంటింగ్ ఫియర్**

**ఫలితాలను తారుమారు చేస్తారేమోనన్న భయం**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మే13న ముగియడంతో జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ మొదలుకానున్నడంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఎవరికి వారే విజయం మీద దేమాను వ్యక్తం చేస్తున్నప్పటికీలో లోపల టెన్షన్ పడిపోతున్నారు. కొంతమంది అభ్యర్థులకు టెన్షన్ కారణంగా హైపర్ టెన్షన్ మొదలయ్యే పరిస్థితి ఎదురవుతోందని పలువురంటున్నారు. వైసీపీ, టీడీపీ నేతలు జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు విజయంపై పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చినప్పటికీ అభ్యర్థుల్లో టెన్షన్ వీడడం లేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2019 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఒక స్థానంతో సరిపెట్టుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాల్లో కనీసం 9 నియోజక వర్గాల్లో టీడీపీ జెండా ఎగుర వేయాలన్న తపనతో అభ్యర్థులనుబరిలోకి దించింది. ఇదేరీతిలో వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత ఎన్నికల్లో 13 స్థానాల్లో విజయం సాధించడం తిరిగి అదే పట్టును కొనసాగించాలన్న తపనతో అభ్యర్థులను వడబోసి గెలుపు గుర్రాలకు టికెట్లను ఇచ్చి జనంలోకి పంపారు. ఇరుపార్టీల అభ్యర్థులు ముమ్మర ప్రచారాలను కొనసాగించి ఓటర్ల దేవుళ్లను ప్రసన్నం చేసుకున్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసినప్పటికీ, పోలింగ్ శాతం అనూహ్యంగా పెరిగిపోవడంతో

మిగతా 2లో

# చంద్రగిరిలో గంజాయి బ్యాచ్ కలకలం

**మెకానిక్‌పై దాడి**

**ఆరుగురుపై పోలీసులకు ఫిర్యాదు**

**విచారిస్తున్న పోలీసులు**

చంద్రగిరిలో మరోసారి గంజాయి కలకలం రేపింది. గంజాయి బ్యాచ్ మరోసారి విజృంభించి ఓ మెకానిక్‌పై దాడి చేశారు. మెకానిక్‌కు తీవ్ర గాయాలు కాగా, బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితులు, స్థానికుల వివరాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

2లో

# పోల్డ్ ఈవీఎం స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

**కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులకు సూచనలు**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



2లో

# పాల ధరల కోత.. దాణా ధరల మోత

(మొదటిపేజీ తరువాయి)

యాజమాన్యాలు తగ్గించడం తగదని తీవ్రస్థాయిలో పాడి రైతులు వాపోతున్నారు. అదే డైరీల యాజమాన్యాలు విక్రయించే దాణా ధరను మాత్రం భారీగా పెంచారు. రెండు నెలల క్రితం ఓ బస్తా దాణా 1100 నుండి 1150 రూపాయలు ఉండేది. అయితే ప్రస్తుతం 1500 నుంచి 1550 రూపాయలకు పెంచారు. అంటే పాల ధరలు తగ్గడమే కాకుండా డైరీలు సరఫరా చేసే దాణాధరలు అమాంతంగా పెంచడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ గోడు పట్టించుకునే వారే దిక్కులేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క కొత్త రైతుల వద్ద నుండి పాల సేకరించద్దని డైరీ యాజమాన్యాలు ఏజెంట్లకు హుకుం జారీ చేశాయి. దీంతో పాడిని నమ్ముకుని బతుకుతున్న రైతుల బ్రతుకు ఆగమ్య గోచరంగా మారింది. దిక్కు తోచని స్థితిలో పాడి రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ప్రైవేట్ డైరీల చర్యలను పట్టించుకోవాల్సిన పశుసంవర్థక శాఖ అటువైపు కన్నెత్తి చూడటం లేదు. పాడి రైతులు నిలువు దోపిడీకి గురవుతున్న నిమ్మకు నీరెత్తినట్లు పశువర్ధక శాఖ వ్యవహరించడంపై రైతులు భగ్గుమంటున్నారు. ప్రైవేటుడైరీల యాజమాన్యాలతో పశువర్ధక శాఖ కుమ్మక్కై పాడి రైతులను పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తూన్నారు. వేసవికాలంలో పాల ధరలు పెరగాల్సింది పోయి.. తగ్గించడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. అసలే తక్కువ మొత్తంలో పాల ఉత్పత్తులు రావడంతో వచ్చిన ఆదాయం పాడి పోషణకు చాలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు పాల డైరీల పాడి రైతుల దోపిడీలను అడ్డుకునే వారే లేరా అంటూ నిట్టూరుస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని అమూల్ డైరీ పాల సేకరణ కేంద్రాలు గ్రామస్థాయిలో విస్తరించకపోవడంతో పాడి రైతుకు గిట్టుబాటు ధర దొరకలేదని రైతులు చెబుతున్నారు. ప్రైవేట్ డైరీలకు పోటీగా ప్రభుత్వ పాల సేకరణ కేంద్రాలు ప్రతి గ్రామస్థాయిలో నెలకొల్పి ఉంటే తమకు ఈ దుస్థితి దాపరించేది కాదని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాల సేకరణ కేంద్రాలు గ్రామస్థాయిలో విస్తరించకుండా ప్రైవేటు యాజమాన్యం పశుసంవర్ధక శాఖ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో అమూల్ డైరీ పాల సేకరణ కేంద్రాలు ప్రతి గ్రామంలోనూ అందుబాటులో లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా ప్రైవేట్ డైరీలు దోపిడీకి తెరలేపారు. వాళ్ళు చెప్పిందే ధర చెల్లించిందే రేటు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఏమి చేయలేక రైతులు ప్రైవేట్ పాల డైరీలకి పాలు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. రైతుల పాల ధరలు మాత్రం కోత పెట్టి డైరీ యాజమాన్యాల విక్రయించే దానా ధరలు మాత్రం ఎందుకు పెంచుతున్నారని నిలదీస్తున్నారు. కనీసం దాణా ధరలైన తగ్గించే అవకాశం పశుసంవర్ధక శాఖకు ఉన్న ప్రైవేటు పాల డైరీలు...పాల సేకరణ కేంద్రాల వైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమని వారు వాపోతున్నారు. ప్రవేట్ డైరీల విచ్చలవిడి దోపిడీతో పాడి రైతు కుదేలువుతున్నాడు. ప్రవేట్ డైరీల చర్యలను పర్యవేక్షించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తమకు ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. పాడి రైతులు నష్టపోతున్న పశుసంవర్ధక శాఖ అధికారులు నిద్రలో జోగుతున్నారని రైతులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఇకనైనా స్పందించి ప్రైవేట్ డైరీల దోపిడీ నుండి పాడి రైతులను రక్షించి పాలకు గిట్టుబాటు ధర కల్పించేలా చూడాలని వారు కోరుతున్నారు.

### పాల ధర తగ్గించి.. దాణా ధర పెంచారు



పాడిపోసినే జీవనాధారంగా బతుకుతున్నాము. 5 పాడి పశువులు ఉన్నాయి. ప్రైవేటు డైరీకి పాలు పోస్తున్నాను. గతంలో లీటర్ ధర 40 నుండి రూ. 45ల వరకు చెల్లించేవారం. ప్రస్తుతం 25 నుంచి 32 రూపాయల దాకా చెల్లిస్తున్నారు. ఉన్న ఫలంగా ధరలు తగ్గించేశారు. వచ్చే ఆదాయం దాణా ఖర్చులకే సరిపోతుంది. పాడి రైతులు జీవనం గడిపేందుకే కష్టంగా మారింది. ప్రభుత్వం పాల రైతుల గోడు పట్టించుకోని పాలకు గిట్టుబాటు ధర వచ్చేలా ప్రవేట్ డైరీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**– వెంకటరమణ, పాడి రైతు మద్దిమాకులపల్లి**

### కొత్త రైతుల నుండి పాలు సేకరించొద్దంటున్నారు



వ్యవసాయంలో భారీ నష్టం కలిగి పాడిపశువులు కొనుగోలు చేశాం. ప్రస్తుతం పాల దిగుబడును వస్తున్నాయి. పాలు పోద్దామనీ డైరీల పాల సేకరణ కేంద్రాల వారిని సంప్రదిస్తే కొత్త రైతుల వద్ద నుంచి పాలు సేకరించినందుకు డైరీలు ముందుకు రావడం లేదు. పాలు కొనుగోలు చేయలేమని తెగేసి చెబుతున్నారు. దిక్కుతోచని స్థితి ఏర్పడుతోంది. పితికే పాలను ఏమిచేసుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి దాపురించింది. పాలు కొనద్దని హుకుం జారీ చేసిన డైరీ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాల డైరీని గ్రామల్లో పూర్తిస్థాయిలో విస్తరించి పాడి రైతుల నుంచి పాలను సేకరించాలి. లేకపోతే పాడి రైతులు వీధిన పడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.

**– మోహన్ బాబు, కొమ్మరమడుగు**

# టెన్షన్... టెన్షన్... హైపర్ టెన్షన్..

(మొదటిపేజీ తరువాయి)

అది ఏ పార్టీకి ముప్పు తెప్పిస్తుందో అర్థం కాని పరిస్థితి అభ్యర్థులను వెంటాడు తోంది. ఎన్నికల ప్రక్రియను సమీక్షించిన అభ్యర్థులు ప్రైవేటు సర్వేలు జరిపించి నివేదికలను తెప్పించుకున్నారు. పోలింగ్ తమకు అనుకూలించిందని భావించిన అభ్యర్థులు ఎన్నికల మూడ్ ను వదిలి రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లిపోయారు. గత రెండు మూడు రోజులుగా తాజా పరిణామాలపై ఇరు పార్టీల్లో అంతర్గతమైన తీవ్రమైన చర్చ నడుస్తుండడంతో అభ్యర్థులకు ముచ్చెమటలు పడుతున్నాయి. దీంతో పాటు ప్రధాన పార్టీలన్నింటికీ కౌంటింగ్ ఫియర్ మొదలైంది. కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా ఉండకపోతే ఫలితాలను తారుమారు చేస్తారన్న అనుమానాల్ని ప్రధాన పార్టీలు వ్యక్తం చేయడంతో అభ్యర్థులకు దిక్కుతోచడం లేదు. రెండు రోజుల క్రితం బిజెపి చీఫ్ పురందేశ్వరి కౌంటింగ్ సమయంలో కూటమినేతలు అలెర్ట్ గా ఉండాలన్న కామెంట్ చేయడం, ఇదే విషయంపై వైసీపీ నేతలు ఫిర్యాదు చేయడం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

పోలింగ్‌కు కౌంటింగ్‌కు మధ్య దాదాపు మూడు వారాలు గ్యాప్ రావడంతో కాస్త రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లిన అభ్యర్థులు ప్రస్తుతం టెన్షన్లో కొట్టుమిట్టాడు తున్నారు. అధిష్టానాల ఆదేశాలతో అప్రమత్తమయ్యారు. ఇంతకాలం పోలింగ్ టెన్షన్‌లో ఉన్న అభ్యర్థులు ఇప్పుడు కౌంటింగ్ టెన్షన్లోకి వచ్చేసారు. ఇది కాస్త ముదిరితే హై ఫర్ టెన్షన్ గా మారే పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు. ఫలితాల సమయం దగ్గం పడుతుండడం, అధిష్టానాలు కౌంటింగ్ లపై అనుమానాలను వ్యక్తం చేస్తుండడం పట్ల అభ్యర్థుల్లో టెన్షన్ మీద టెన్షన్ పడుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ జూన్ 4వ తేదీ వరకు అభ్యర్థులతో పాటు రాష్ట్ర ప్రజలు టెన్షన్తో కాలం గడపాల్సిందే.

# పోల్డ్ ఈవిఎం స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

**కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఏర్పాటుకు అధికారులకు పలు సూచనలు**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**

పోల్డ్ ఈవిఎంలు భద్రపరచిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూం భద్రత ఏర్పాట్లను, కౌంటింగ్ ఏర్పాట్లను తిరుపతి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించి కౌంటింగ్‌కు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. గురువారం మధ్యాహ్నం సదరు స్ట్రాంగ్ రూంల భద్రత ఏర్పాట్లను పరిశీలించి, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను, తిరుపతి పార్లమెంటరీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు, 23- తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లను, మెష్, బ్యారికేడింగ్ సీటింగ్, ఇంటర్నెట్ ఏర్పాటు తదితర అంశాలపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు చాలా పక్కాగా ఉండాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పవర్ సప్లై నిరంతరంగా ఉండేలా జనరేటర్ తగు సామర్థ్యం ఉండేలా ఏర్పాటు ఉండాలని పలు సూచనలు చేశారు. సీసీటీవీ కెమెరాల కంట్రోల్ రూం నందు ఈవిఎంలను పరిశీలించారు. సందర్శకుల రిజిస్టర్ నందు సంతకాలు చేశారు. వీరి వెంట రిటర్నింగ్ అధికారులు ధ్యాన చంద్ర, అదితి సింగ్, చంద్రగిరి రిటర్నింగ్ అధికారి నిషాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, అదనపు ఎస్పీ ఎ.ఆర్ శ్రీనివాస రావు, జిల్లా సర్వే అధికారి జయరాజ్ పాల్గొన్నారు.



# చంద్రగిరిలో గంజాయి బ్యాచ్ కలకలం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

ఎన్నికలకు ఆరు నెలలు ముందు చంద్రగిరిలో గంజాయి బ్యాచ్ చంద్రగిరిలో హల్ చల్ చేసింది. ఎక్కడపడితే అక్కడ చంద్రగిరిలో దాడులు చేయడం, హాస్టల్ విద్యార్థినీలకు గంజాయి తాపించడం, అత్యాచారాలు చేయడం ఇలా ఎన్నో సంఘటనలు చంద్రగిరిలో జరిగాయి. ఎన్నికల సమీపించడంతో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేశారు. రెండు మూడు కేసులు నమోదు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎక్కడ గంజాయి బ్యాచ్ లేకుండా పోయింది. ఎన్నికల్లో ప్రక్రియ పూర్తి కావడంతో మరల చంద్రగిరిలో గంజాయి బ్యాచ్ పడకల విప్పింది. గంజాయి మత్తులో యువత కేవలం తన బండిని అధిగమించాడనే నెపంతో ఓ మెకానిక్ ను చితకబాదారు. చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన కుమారాచ్చారి అనే యువకుడు చంద్రగిరి ఉగ్రప్రత్యంగిరా దేవి ఆలయం సమీపంలో బైక్ మెకానిక్ షాపు నడుపుతున్నారు. ఇతని దగ్గర పని చేస్తున్నావా వ్యక్తి బైక్ ట్రయిల్ వేస్తూ ముందు పోతున్న యువకులను అధిగమించి బైక్ నడిపాడు. అనంతరం షాపులో ఉండగా గంజాయి బ్యాచ్ ఆలీ అనే యువకుడు అక్కడికి వచ్చి మాబండిని అధిగమిస్తావా అంటూ



నానా దుర్భాషలాడారు. అక్కడే ఉన్న కుమార్ ఆచారి వారికి సర్ది చెప్పి పంపారు. మరల రాత్రి 9 గంటల సమయంలో ఆలీ, పండు అనే యువకులు కొంతమంది యువకులను తీసుకొచ్చి షాపు దగ్గర పని చేసుకుంటున్న కుమార్ ఆచారిపై దాడి చేశారు. మమ్మల్ని బైక్ తో అధిగమిస్తారా, మీకు ఎంత ధైర్యం అంటూ చితకబాజారు. ఈ సందర్భంగా మెకానిక్ షాప్‌లో ఉన్న సీసీ కెమెరా పుటేజీ రికార్డు అయింది. దాడి చేసిన అనంతరం మెకానిక్ కుమార్ మరలా వచ్చి దాడి చేస్తారేమో అని అనుమానంతో షాపు మూసి ఇంటికి వెళుతున్న సమయంలో 6 మంది యువకులు కుమార్ ఆచారిని అడ్డగించి మారణాయుధాలతో దాడి చేశారు. కుమార్ ఆచారి ప్రాణభయంతో అరుస్తూ పరుగులు తీస్తూ పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చి పోలీసులకు జరిగిన విషయం పోలీసులకు తెలిపారు. పోలీసుల సూచనల మేరకు చికిత్స నిమిత్తం తిరపతి రుయా ఆస్పత్రికి ప్రైవేట్ వాహనంలో తీసుకెళ్లారు. దీనిపై బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రగిరి సీఐ రామయ్య దాడి చేసిన వారిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



## పాలిసెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్లో మార్పు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జూన్ మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు 144 సెక్షన్ కారణంగా విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేలా విద్యార్థులు, వారి తల్లి దండ్రుల నుండి వచ్చిన వినతుల మేరకు పాలిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేసి సవరణ నోటిఫికేషన్‌ను సాంకే తిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి విడుదల చేశారు. దాని ప్రకారం ముందుగా ప్రకటించినట్టే ఫీజు చెల్లింపు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ వంటి ఆన్లైన్ ప్రక్రియకు జూన్ 2వరకు అవకాశం ఉంటుందన్నారు. అయితే జూన్ 3న జరగాల్సిన సర్టిఫికెట్ పరిశీలనను 6వ తేదీన (ప్రత్యేక కేటగిరి అభ్యర్థులకు కూడా) నిర్వహించనున్నట్లు ఆప్షన్ల నమోదుకు 7 నుంచి 10వ తేదీ వరకు అవకాశం ఇచ్చి నట్లు తెలిపారు. 11న విద్యార్థులు ఆదివరకే నమోదు చేసిన ఆప్షన్లను మార్పు చేసు కొనుటకు అవకాశం కల్పిస్తామన్నారు. 13న సీట్లు కేటాయింపు జరుగుతుందని వివరించారు. 14 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభమవుతాయని, సీట్లు పొందిన విద్యార్థులు 19 వ తేదీ లోగా కళాశాలల్లో రిపోర్టు చేయాలని పలమనేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ మహమూద్ తెలిపారు.



## టీటీడీకి కూరగాయలు వితరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని కాపుపల్లి గ్రామానికి చెందిన శ్రీవారి సేవకులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ యజమాని మోహన్ రెడ్డి వారి తమ్ముడు పరంధామరెడ్డి, ఓకేఆర్ రెడ్డప్ప రెడ్డి, రాజేందర్ రెడ్డి అందరూ సొంతనిధులతో 10టన్నుల కూరగాయలను తిరుమల శ్రీవారి నిత్యాన్నదానానికి తరలించారు. ఆయన మాట్లాడుతూ స్వామివారి సేవకు అవకాశం దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, సోమశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలిక ఆత్మహత్యాయత్నం

**తృటిలో తప్పిన ప్రమాదం... ప్రేమించానన్నాడు.. పెళ్ళిచేసుకుంటానన్నాడు..**

**కులాలు వేరన్నాడు..చచ్చిపోమన్నాడు**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఒకగ్రామానికి చెందిన మైనర్ బాలికను బుటకపల్లికి చెందిన వెంకటయ్య కుమారుడు ఆనంద్ ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి, ఇప్పుడు మీ కులము వేరు, మా కులం వేరు నిన్ను పెళ్లి చేసుకోను, మా అమ్మానాన్నలు చూసిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటాను అని, నువ్వు ఏమైనా చేసుకుని చచ్చిపో అని ఆత్మహత్యకు ప్రేరేపించగా, మైనర్ బాలిక ఇంటిలోనే ఈనెల 15న ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించగా, సదరు బాలిక అన్న చూసి, బాలికను కాపాడి, ఆమెను చికిత్స నిమిత్తము మదనపల్లికి, అక్కడి నుండి తిరుపతికి తీసుకెళ్లారు. ప్రస్తుతము సదరు బాలిక మానసికంగా, సరిగా లేదని ఇంకా రెండు సంవత్స రాలు చికిత్స అవసరం అని చెప్పగా, ఈ దినం మైనర్ బాలిక తండ్రి స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## గంగమ్మ గుడిలో కుంభాభిషేకం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోనిగంటవూరు బీసీ కాలనీలో గత 15 సంవత్సరాలుగా అత్యంత వైభవంగా గంగమ్మ జాతర నిర్వహించడం జరుగుతుందని మాజీ కౌన్సిలర్, వైసీపీ నాయకుడు నవీన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకు కులాలకు అతీతంగా నిర్వహిస్తున్న గంగమ్మ జాతరలో భాగంగా గుడి అభివృద్ధి కోసం మురుగేష్ లక్ష రూపాయలు పెయింటింగ్ పనులు చేయించడం జరిగింది. అదేవిధంగా పూల శీన కూడా సిమెంట్ బ్రిక్స్ ఇచ్చామన్నారు. త్వరలోనే గంగమ్మ గుడిలో కుంబాబిషేకం కూడా చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోబాబు, పాల్గొన్నారు.

## వరసిద్ధుని హుండీ లెక్కింపులో అప్రైజర్ చేతివాటం

**ఆలయ ఈఓ పోలీసులకు ఫిర్యాదు**

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈవో వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. అయితే హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవస్థాన సిబ్బందితోపాటు, క్షుణ్ణంగా తనిఖీ చేయడానికి బ్యాంకు సిబ్బందిని అనుమతిస్తారు. ఈ నేపథ్యంలో చిత్తూరు నగరంలోని కట్టమంచికి చెందిన ఆంధ్ర బ్యాంక్ అప్రైజర్‌గా పనిచేస్తున్న ప్రకాష్ చేతివాటం ప్రదర్శించి 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను సంచిలో దాచుకోవడం సీసీ కెమెరాల ద్వారా ఆలయ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హుండీ లెక్కింపులో 100 గ్రాములకు పైగా 10 లక్షల విలువైన బంగారు బిస్కెట్లను తస్కరించినట్లు సమాచారం రావడంతో ఆ అధి కారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారణ చేపడుతున్నారు. దీనిపై వివరాలు తెలియాల్సి ఉంది. నిందుతునిపై కాణిపాకం పోలీసులకు ఆలయ ఈవో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈవో పిర్యాదు మేరకు నిందుతుని పై కేసు నసమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.



## కూలీలకు విరివిగా పనులు కల్పించాలి

**డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పల్లం పంచాయతిలో జరుగుతున్న పెర్క్యూలేషన్ పాండ్‌పూడిక తీత పనులను ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సివి.శ్రీనివాస ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి కూలీలతో మాట్లాడారు. ఈ వేసవిలో ఎండలు తీవ్ర మవుతున్నందు వల్లన ఉదయం 6 గంటలకు పని మొదలు పెట్టి కొలతలు ప్రకారం పని చేసి 10 గంటలు కల్లా పని విడిచి పెట్టాలని, పని వద్ద త్రాగు నీరు, నీడ, గ్రామంలోని ఏఎన్ఎం సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లూ,ప్రధమ చికిత్స పెట్టె, వంటివి పని వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లతో మండలం స్థాయిలో రివ్యూ మీటింగ్‌లో మాట్లాడుతూ ఈరోజు మండలం మొత్తం మీద 1800 మంది కూలీలు మాత్రమే పని చేస్తున్నారని సోమవారంకి 3700 మంది కూలీలను పనిలో పెట్టాలని ఆదేశించారు. రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి, నాటుజామ తైవాన్ జామ, సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణకు, అంతర పంటల పెంవకంనకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్ధిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవలసినదిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సివి. శ్రీనివాస ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో అధనపు కార్యాక్రమాధికారి అవిలాల దేవరి, సీడీసీఎల్ ఆర్పి చంద్రశేఖర్ రాజు, భాను, పాండు, జూనియర్ ఇంజనీర్ పాంజాడ బాలాజి రావ్, పల్లం ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనాల కేసులో ముగ్గురి అరెస్ట్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దొంగతనాల కేసులో ముగ్గురి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య బాబు గురువారం తెలిపారు. సీఐ కథనం మేరకు వెదురుకుప్పం మండలంలో ఇటీవల పలు దొంగతనాలు జరుగుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని, వీటిని పరిగణలోకి తీసుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురువారం తమ సిబ్బందితో వెదురుకుప్పం మండలం పాత గుంట సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మోటారు సైకిల్‌పై అనుమానస్పదంగా తిరగడం గుర్తించినట్లు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా తాము వెదురుకుప్పం మండలం లో పలు దొంగతనాలు చేసినట్లు నేరాన్ని అంగీకరించినట్లు సిఐ తెలిపారు. వారిని అరెస్ట్ చేసినట్లు తెలియజేశారు. నిందితులు వెదురుకుప్పం మండలం నకు చెందిన వంటిల్లు గ్రామంలోని సీజర్ల ప్రతాప్ (26), రామకృష్ణాపురం గ్రామానికి చెందిన జయ రామరాజు (22), కలిమి చేను గ్రామానికి చెందిన కామసాని రాజశేఖర్ (27)గా గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి వారి నుండి హీరో హోండా స్ప్లెండర్ వాహనం, మూడు మోటార్లు, ఐదు జెసిబి బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వీటి విలువ ఒక లక్ష 30 వేల రూపాయలు ఉంటుందని, నిందితులను రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగిందన్నారు.



## పోలీసుల సన్నద్ధత భేష్..!

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** సమాచారం అందిన కేవలం 20 నిమిషాల్లోనే విధి నిర్వహణకు సంసిద్ధులైన 142 మంది జిల్లా సాయుధ దళ పోలీసులు. జిల్లా ఎస్పీ. హర్షవర్ధన్ రాజు తరపున ఏఆర్ డిఎస్పి రవీంద్రారెడ్డి అత్యవసర సమయంలో స్పందించిన పోలీసులను పేరుపేరునా అభినందించారు. అత్యవసర సమయంలో పోలీసుల సన్నద్ధత ఎలా ఉందో తెలుసుకునేందుకు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పిలు రవీంద్రారెడ్డి, రమణయ్య బుధవారం రాత్రి 10 గంటలకు 142 మంది సాయుధదళ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సదరు జిల్లా సాయుధ దళ పోలీసులు కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే స్థానిక పోలీస్ మైదానం నందు విధి నిర్వహణకు సంసిద్ధులై బిపి జాకెట్, స్టోన్ గార్డ్, హెల్మెట్, లాఠీ, ఆయుధాలు, తదితర సామాగ్రి ని ధరించి విధులకు హాజరైనారు. ఏ.ఆర్. డిఎస్పిలు మాట్లాడుతూ కౌంటింగ్ రోజు గానీ, ఆ తర్వాత రోజుగానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటూ, ఒకవేళ ఏమైనా జరిగితే వాటిని ఎలా అణచివేయలో తెలియజేశారు. ఇదే ఉత్సా హంతో ఏదైనా అత్యవసర సమయాలలో నిర్ణీత గడువులోగా హాజరై, శాంతి భద్రతల పరిరక్షణకు నిత్యం తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. అత్యవసర సమయంలో విధులకు హాజరైన అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ రివార్డులను ప్రకటించాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళం డిఎస్పీలు రవీంద్రారెడ్డి, రమణయ్య, ఆర్ఐలు రమణారెడ్డి, రమణ, రాజశేఖర్ రెడ్డి, హరికృష్ణ, పోతురాజు, శివారెడ్డి, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, హొంగార్డులు పాల్గొన్నారు.




అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కె విజయనంద్

# ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎపిఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ(ఆర్‌డిఎస్ఎస్) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిఎస్పీడీసీఎల్ అధికారులను రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. ఎపిఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఏపీఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా ఫీడర్లను వేరు చేయడం, అధిక లోడ్ ఫీడర్లను తగ్గించేందుకు ఆదనపు లైన్లను ఏర్పాటు చేయడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తదితర పనులపై సమీక్షించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్తును సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కే శివ ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ (ఫైనాన్స్) (ఎఫ్ఎసి) వై లక్ష్మీనరసయ్య, ఫైనాన్స్ కన్సల్టెంట్ వి.ఎన్. బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.వరకుమార్, కె అయూబ్ ఖాన్, డివి చలపతి, కే గురవయ్య, జె. రమణాదేవి, కె ఆర్ ఎస్ ధర్మ జ్ఞాని, పీహెచ్ జానకిరామ్, కె ఆదిశేషయ్య, ఓఎస్డి ఎన్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బడి వయస్సు పిల్లలు బడిలో ఉండాలి

- 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే క్రిమినల్ కేసులు, జరిమానా, కఠినమైన చర్యలు.
- 1098కు సమాచారం ఇవ్వండి : డిఆర్ఓ పుల్లయ్య

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఒక్క బాల కార్మికుడు ఉండకూడదని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం ఉదయం డిఆర్ఓ చాంబర్ నందు జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఓం కార్ రావ్ తో కలిసి జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనపై జూన్ 1 నుండి జూన్ 30 వరకు జిల్లాలో నిర్వహించే డ్రైవ్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం డిఆర్ఓ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా నిర్మూలించడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని. 14 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడిలో ఉండాలని పనిలో కాదన్నారు. జిల్లాలో జూన్ 1 నుండి జూన్ 30 వరకు జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా బాల పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేయాలన్నారు. బాలలను పనిలోకి పంపించడం నేరమవుతుందని, బాలలను బడికి పంపించాలని, ప్రభుత్వాలు పిల్లల చదువు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ఎక్కడైనా పనిలో ఉంటే ఆ బాలలను బడి లో చేర్పించాలన్నారు. ఎవ్వరైనా 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే అలాంటి యజమాన్యం పై క్రిమినల్ కేసు తోపాటు జరిమానా, కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తుంటే వారికి సంబంధించి 1098 కాల్ చేసి తెలియజేయాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఐసిడిఎస్,పోలీస్,మెడికల్ శాఖలధికారులు, సమన్వయం చేసుకొని మండల స్థాయిలో కూడా బాల కార్మిక నిర్మూలనపై క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఈ సమావేశం సహాయ కార్మిక అధికారులు జగదీష్ బాబు, మధు బాబు, దిశ పోలీస్ ఎస్ ఐ. నాగశైలజ, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నాగమణి,డి యల్ ఎస్ ఏ నుండి శ్రీదేవి,డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ.వెంకట ప్రసాద్, పిల్ల సంరక్షణ అధికారి శివ కుమార్,డి ఈ ఓ ఆఫీస్ నుండి అజేయ కుమార్ రెడ్డి, యన్‌జిఓ నుండి ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న డిఆర్ఓ పుల్లయ్య

# శ్రీసిటీలో ఏపీ ఫ్యాక్టరీ నిబంధనల సరళీకరణపై సదస్సు

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** ఏపీ ఫ్యాక్టరీల చట్టంలోని సెక్షన్ 106 క్రింద నేరాల శిక్షల నిబంధనల సరళీకరణపై అభిప్రాయాలు, సూచనలను కోరుతూ రాష్ట్ర ఫ్యాక్టరీస్ డైరెక్టర్ డి.చంద్రశేఖర వర్మ శ్రీసిటీ పరిశ్రమలు, ఈ ప్రాంతంలోని ఇతర పరిశ్రమల సీనియర్ హెచ్ ఆర్ మేనేజర్లతో గురువారం చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్తూరు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటి చీఫ్ వి.రామకృష్ణా రెడ్డి కూడా ఇందులో పాల్గొన్నారు. ప్రతినిధులను ఉద్దేశించి వర్మ మాట్లాడుతూ 2016లో ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చట్టం, నిబంధనలలోని సెక్షన్ 106 కింద మొదటిసారిగా నేరాలను ప్రాసిక్యూషన్‌కు బదులు జరిమానా విధించే వెసలుబాటు కల్పించడం మరియు మరికొన్ని సవరణలు పరిశ్రమల భద్రతా వ్యవస్థలో పెను మార్పులు తెస్తాయని పేర్కొన్నారు. ఈ మార్పు దేశంలోని ఇతర రాష్ట్రాలలో అమలులో ఉందన్నారు. ఈ సవరణల వలన కలిగే ప్రయోజనాలు, లోపాలు, కార్మికుల భద్రత అంశాలపై అందరినీ చురుకైన చర్చలకు ఆహ్వానించారు. ఫ్యాక్టరీ భద్రతా పరమైన కొన్ని అతిక్రమణ నేరాలకు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియను సరళీకరించడం, క్రమబద్ధీకరించడం ఈ సవరణల లక్ష్యం అని ఆయన అన్నారు. అటువంటి నేరాలను ప్రాసిక్యూషన్‌కు బదులుగా జరిమానా చెల్లించడం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రతిపాదిస్తున్న సవరణ అనుమతిస్తుంది. తద్వారా, ఇటు కార్మికులలు,యాజమాన్యాలకు, ప్రభుత్వానికి ప్రయోజనం చేకూరుతుంది. ఫ్యాక్టరీ యజమానులు సుదీర్ఘమైన చట్టపరమైన ప్రక్రియను ఎదుర్కోకుండా,తొలి సారిగా జరిగిన అతిక్రమణ పునరావృత్తం కాకుండా సరిదిద్దడానికి అధీకృత అధికారి సమ్మేళనం చేయవచ్చు. జరిమానాలు, శిక్షా నిబంధనలు రెండవ లేదా తదుపరి నేరాలకు వర్తించవు. అయితే, కోడ్‌లో పేర్కొన్న షరతులలో కొన్ని నేరాలకు మాత్రమే ఈ క్రమబద్ధీకరణ సమ్మేళన ప్రక్రియ వర్తిస్తుంది. ఈ సంస్కరణల ద్వారా చట్టపరమైన వివాదాల సంఖ్యను తగ్గించడం, ఆర్థిక జరిమానాలు విధించడాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వర్మ పేర్కొన్నారు. కొన్ని చిన్న చిన్న నేరాలను కోర్టు వెలుపల సులువుగా పరిష్కరించడానికి ఇది మార్గాన్నిసుగమం చేస్తాయని, అయితే పరిశ్రమల భద్రతా నిబంధనల ఉల్లంఘనకు ఏ మాత్రం ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వ చురుకైన విధానాన్ని అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కార్మిక చట్టాలను సరళీకృతం చేయడం, క్రమబద్ధీకరించడం లక్ష్యంగా ఈ సంస్కరణలు కొత్త అభివృద్ధి శకానికి దారితీస్తాయని తాను విశ్వసిస్తున్నన్నారు. ఈ సదస్సుకు దాదాపు 150 మంది హాజరయ్యారు.




# అమిత్ షాకి ఘన స్వాగతం పలికిన బీజేపీ నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమాలను దిగ్విజయంగా ముగించుకొని తిరుమల శ్రీవారి దర్శనానికి కుటుంబ సమేతంగా తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంకు చేరుకున్న కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ ఘనంగా మంత్రికి శ్రీకాళహస్తిలో ప్రసిద్ధిగాంచిన కళంకారి పట్టువస్త్రాలు కప్పి స్వాగతం పలికారు. తదుపరి కోలా ఆనంద్ ను అమిత షా భరోసా ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం అమిత షాతో కలసి తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్లారు. హెూం శాఖ మంత్రి అమిత్ షాకి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలసి కోలా ఆనంద్ ఘన స్వాగతం పలికిన వారిలో అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, వేదం కృష్ణయ్య, జీపాలెం తేజోవతి, కుప్ప ప్రసాద్, ప్రధాన కార్యదర్శిలు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, కోనేటి అయ్యప్ప, కందాటి మునిరాజ, వెంకటేష్‌రెడ్డి, జి.గురయ్య, ఎం.వెంకటేష్ రాయల్, తానికొండ్ల భరత నాయుడు, కె. మునిశేఖర్ రెడ్డి, కండ్రిగ యతీంద్ర రెడ్డి, మునివేలు, కార్తీక్ రెడ్డి, శివ రెడ్డి, రాజనేల, బాలాజీ, సజ్జా హరీష్, సిద్ధూ, తిరువీధుల రాజా, రవి, నాని, సాయి, తుమ్మిల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


అమిత్‌షాకి ఘన స్వాగతం పలుకుతున్న కోలా ఆనంద్

# జిల్లాలో ముమ్మరంగా కార్డెన్ అండ్ సెర్చ్

- జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో విస్తృతం
- కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్, నాకాబంది లను నిర్వహించిన జిల్లా పోలీసులు
- ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ దృష్ట్యా ఎన్నికలకు సంబంధించిన రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితులను నిలువరిస్తూ
- ప్రశాంత వాతావరణంలో ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయడమే ధ్యేయం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తునందున జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆయా సబ్ డివిజన్ల డిఎస్పీల పర్యవేక్షణలో గురువారం తెల్లవారుజాము నుండి ఉదయం వరకు పలు సమస్యాత్మక గ్రామాలు/ ప్రాంతాలలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఎన్నికలకు సంబంధించిన పాత నేరస్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి, ఎలాంటి రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్, నాకాబంది నిర్వహిస్తున్నారు. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ ఆధ్వర్యంలో జీవకోన బీడీ కాలనీ లో 7 ద్విచక్ర వాహనాలు సీజ్. శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి ఆధ్వర్యంలో ఇరుగుళం గ్రామంలో ముమ్మరంగా తనిఖీలు. ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ ఆధ్వర్యంలో ఆ మందులు ఆనందురు బీసీ కాలనీ గ్రామాలలో విస్తృత తనిఖీలు. గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ ఆధ్వర్యంలో టిట్కో గృహాల సముదాయంలో 20 మోటార్ వాహనాలు సీజ్.స్థానికులతో గ్రామసభలు నిర్వహించి ఎన్నికల నియమావళి అమలులో ఉన్నదని, పాటించాలని చెప్పారు. ఎన్నికల కౌంటింగ్ రోజు గానీ, తరువాత గానీ ఎలాంటి గొడవలకు, ర్యాలీలు పాల్గొనవద్దని చెప్పారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలులో ఉందని, దానిని అతిక్రమించి అనవసరంగా క్రిమినల్ కేసులలో పాల్గొంటే వచ్చే నష్టాలను గురించి పోలీసు అధికారులు వివరించారు. పోలింగ్ రోజున ప్రజలు ఇప్పటికే తమ నిర్ణయాన్ని ఇచ్చారని, కేవలం ఫలితాలు మాత్రమే జూన్ 4వ తేదీన వెలువడుతాయనే విషయాన్ని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు గుర్తించుకుని ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సమాజంలో జరిగే నేరాలపై, చట్టాలపై అవగాహన కల్పించారు ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్, నాకాబంది కార్యక్రమాలలో అలిపిరి, శ్రీ సిటీ, ఏర్పేడు, గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

## కాణిపాక ఆలయంలో చోరీ ఘటనపై

# పూర్తిస్థాయి విచారణ జరిపించాలి

### - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో హుండీ కౌంటింగ్ సందర్భంగా ఒక బ్యాంకు ఉద్యోగి దాదాపు 100 గ్రాముల బరువు గల, 10 లక్షల విలువైనటువంటి బంగారు గోల్డ్ బిస్కెట్ ని దొంగలించిన వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆలయంలో భద్రతా లోపాన్ని, ఎత్తిచూపుతున్నది. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి సమర్పించిన కానుకల్ని ఈ విధంగా దొంగతనం చేయడం కోట్లాదిమంది భక్తుల యొక్క మనోభావాలను దెబ్బతీస్తుంది ప్రధానంగా దేవాలయంలో హుండీ చోరీ ఘటనలు మళ్ళీ మళ్ళీ జరుగుతున్న, అధికారుల తీరులో మార్పు రాలేదు. హుండీ కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సినటువంటి చర్యలు, పాటించవలసిన వస్త్రధారణ, ఇతర భద్రతా చర్యలు తీసుకోవడంలో, నిబంధనలను అమలు చేయడంలో ఆలయ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో కూడా హుండీ కౌంటింగ్ లో నగదు, వెండి, బంగారు, ఆభరణాన్ని చోరీ చేస్తున్న ఆలయ అధికారుల తీరులో మార్పు రాలేదు. అదేవిధంగా ఆలయంలో హుండీలో చోరీలే. కాకుండా దేవాలయం పేరుతో వచ్చేటువంటి డొనేషన్లలో కూడా పెద్ద ఎత్తున చేతివాటం చూపిస్తున్నారు. పెద్ద ఎత్తున డొనేషన్లు పక్క దారిపట్టిస్తున్నారు. కొందరు అనాధికార వ్యక్తులు డొనేషన్ బుక్కులు కొట్టి దేవాలయం పేరు చెప్పి, అన్నదానం పేరు చెప్పి డబ్బులు దండుకుంటున్నారు. దేవాలయాన్ని ఒక ఆదాయ వనరుగా మార్చేస్తున్నారు. ఈరోజు గోల్డ్ బిస్కెట్ చోరీ ఘటన పలు అనుమానాలు తావిస్తున్నది. ఈ ఘటనలో నిజా నిజాలు వెలుపలకి రావాలంటే పూర్తిస్థాయి విచారణ నిష్పక్షపాతంగా జరపాలని, ఇటువంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చర్యలు తీసుకోవాలని ,దేవాలయ పవిత్రతని కాపాడాలని, తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, చిత్తూరు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందు, నియోజకవర్గ సెక్రెటరీ సురేష్ పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై ఎవరి ధీమా వారిదే!

### - వ్యతిరేకతపై ఒకరు.. కొనుగోలుపై మరొకరు

**గూడూరు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు గడువు జూన్ 4న ఏమి జరగనుంది అన్నదానిపై ఎడ తెగని ఉత్కంఠ నెలకొంది. ప్రధాన పార్టీలైన వైసిపి, తెలుగుదేశం దాని మిత్ర పక్షాలు ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ రోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి కౌంటింగ్ స్టార్ట్ అవుతుంది. ఎన్నికల లెక్కింపు మొదలు పోస్టల్ బ్యాలెట్‌తోనే సాధారణంగా జరుగుతుంది. పోస్టల్ బ్యాలెట్ కూడా ఆషామాషీ పెద్ద ఎత్తున పోలై రికార్డు క్రియేట్ చేసింది. దాంతో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టడానికి ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఏకంగా అయిదు లక్షల దాకా పోస్టల్ బ్యాలెట్ పోల్ అవడంతో ఈసారి రాజకీయ పార్టీలు ఎవరికి వారు తమ లెక్కల్లో మునిగి తేలుతున్నారు. సాధారణ ఎన్నికలతో పాటుగానే పోస్టల్ బ్యాలెట్ వ్యవహారం కూడ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం విశేషం. పోస్టల్ బ్యాలెట్ లో ఎక్కువ శాతం ఓట్లు ఎవరికి పడ్డాయి అంటే టీడీపీ కూటమి తమకేనని అంటున్నా అధికార పార్టీ కూడ అధిక శాతం తమకే అన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం మీద ఆగ్రహంతోనే ఇంత పెద్ద ఎత్తున ఓట్లు వేశారన్న అభిప్రాయం ప్రతిపక్ష కూటమిలో వ్యక్తం అవుతోంది. అయితే ఈ ఊహాగానాలపై అధికార పక్షం తీవ్రంగా వ్యతిరేకిస్తూ అందుకు గల కారణాలను ఉదహరిస్తోంది. ప్రభుత్వం నియమించిన లక్షలాది సచివాలయ ఉద్యోగులతోపాటు ఇతర శాఖల్లోనూ తాము చేపట్టిన నియామకాలను చూపెడుతున్నారు. ప్రతిపక్షం ప్రభుత్వ వ్యతిరేకతపైనే దృష్టి పెట్టగా అధికార పక్షం నియామకాలతోపాటు వారినీ సాదారణ ఓటరుగానే పరిగణిస్తూ వారికి నగదు పంపిణీ చేసి ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. పలు సర్వే సంస్థలు ఈ విశ్లేషణల అంచనా చూస్తే పోస్టల్ బ్యాలెట్‌పై కూటమి, అధికార పక్షాలకు ఎవరికి పడ్డాయని నిర్ధారణకు రాలేకున్నారంటే సాదారణ ఓటర్ల మాదిరే ఇది ఎంత గందరగోళం నెలకొందో అర్ధ అవుతుంది. సరాసరిన ప్రతి నియోజకవర్గంలో రెండు వేల నుంచి మూడు వేల ఓట్లు తక్కువ కాకుండా పోస్టల్ ఓట్లు జత కలవడంతో ఈసారి హెూరా హెూరీ పోరు తప్పదన్న అభిప్రాయం విధితమే. ప్రతిపక్ష కూటమి ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా ఆ వర్గాల వారిని కేవలం ఓట్లు అభ్యర్ధించే వరకు పరిమితం అయినట్లు తెలుస్తోంది. అయితే అధికార పక్షం ఒక్కో ఓటుకు రూ. 3 నుంచి ఐదు వేల వరకు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో వారి కుటుంబ సభ్యుల ఓట్లను పరిగణలోకి తీసు కుని నగదు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ పంపిణీలో చేతివాటం ప్రదర్శించారని ముఖ్యంగా పోలీసు శాఖలో చేతి వాటం ప్రదర్శించినట్లు తెల్సింది. నగదు పంపిణీ చేసిన అధికార పక్షం పోస్టల్ బ్యాలెట్ వేస్తున్న సమయంలో ఫోటోలు తీసి చూపించాలన్న షరతుతో తమకే వేశారన్న ధీమాలో ఉన్నట్లు సమాచారం. చాలా చోట్ల గెలుపు ఓటములను మాత్రం ఈ పోస్టల్ బ్యాలెట్ ఫలి తాన్ని డిసైడ్ చేస్తుందని పరిశీలకులు అంటున్నారు.

దాంతో ఇపుడు ఎవరైనా భారీ మెజారిటీ సాధిస్తేనే తప్ప పోస్టల్ బ్యాలెట్ ప్రభావాన్ని తప్పించుకోలే రన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇవన్నీ పక్కన పెడితే తొలి ట్రెండ్స్ మొదటి గంటలల్లోనే పార్టీల భవితవ్యాన్ని తేల్చే అవకాశం ఉన్నా మధ్యాహ్నానికి ఫలితం తుది రూపు తెలియవచ్చు. అపుడు పోస్టల్ బ్యాలెట్ల ప్రభావం ఎంత మేరకు గెలుపుని శాసిస్తాయో చూడాల్సి ఉంది. అంతవరకూ మాత్రం ఎవరి ఆనందాన్ని జోష్ ని ఎవరూ ఆపలేరు అని అంటున్నారు. ఇక అసలు ఫలితాల్లో కూడా సర్వలకు అనుకూలంగా ఉంటాయా ఓటరు నాడి చిక్కని ఎన్నికలుగా మిగిలి పోతాయా చూడాలి మరి ఏమి జరుగుతుందో...

# అనంత భావ జాలికుడు చంద్రబాబు

### - పుస్తకావిష్కరణ సభలో వక్తులు ప్రశంశలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చంద్రబాబు అనంత ఆలోచనలు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నాయనని రాష్ట్ర రేరా మాజీ అధ్యక్షులు డాక్టర్ వెలమాటి రామనాథ్ అన్నారు. గురువారం సింధూరి పార్క్ హెూటల్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రేరా మాజీ అధ్యక్షులు డాక్టర్ వెలమాటి రామనాథ్ పాల్గొనగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, భాను ప్రకాష్ రెడ్డి, నరసింహ యాదవ్, సురా సుధాకర్ రెడ్డి, వెంకయ్యలతో కలసి "చంద్రబాబు అనంత భావ జాలికుడు" పుస్తకవిష్కరణ సభ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబును శమంతకమణి లాంటి వ్యక్తి అని పలువురు కొనియాడారు. చంద్రబాబు రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టి చేయాలన్న ఉద్దేశ్యంతో విజన్ 2047 కు రూపకల్పన చేశారని చెప్పారు. ఆయన పాలనలో రాష్ట్రం పురోగమనం చెందిందని చెప్పారు. దీనివల్ల తలసరి ఆదాయం పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు అయ్యాయని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి పుస్తకంలోని ప్రధాన అంశాలను సమీక్షించారు. చంద్రబాబు నిరంతరం అద్భుత ఆలోచనలు చేయడాన్ని రచయిత చక్కగా వివరించారన్నారు. చంద్రబాబు శమంతక మణి లాగా నిత్యం సంపద సృష్టిస్తారని చెప్పారు. ఆయనకు సమగ్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివి అన్నారు. చంద్రబాబు అద్భుత భావజాలం సమాజానికి అందించాలన్న ఉద్దేశ్యంతో పుస్తకం రచించానని శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ చెప్పారు. చంద్రబాబు కేవలం ఒక రాజాకీయ నాయకుడు మాత్రమే కాదని, దార్శనికుడు, కార్య నిర్వాహకుడు, సామాజిక చైతన్య వేత్త అన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని అవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎం సుగుణమ్మ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని చెప్పారు. టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు చేసే ప్రతి పనిలోనూ విస్తృత ప్రజా ప్రయోజనాలు దాగి ఉంటాయని చెప్పారు. కార్యక్రమ నిర్వాహకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు విద్యార్థి దశ నుంచి విస్తృత ఆలోచనలు కలిగి సమాజ అభివృద్ధికి కృషి చేస్తుంటారని వివరించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త వెంకయ్య అతిథులను సన్మానించారు.

**రామనాథ్‌కు సన్మానం:** ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన రామనాథ్ ను తిరుపతి ప్రముఖులు సన్మానించారు. జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డి జ్ఞాపికను బహూకరించారు. అంతర్జాతీయ వాణిజ్యం, ప్రపంచీకరణలో ఆయన సేవలకు గుర్తింపుగా అమెరికా లోని ఈస్ట్ కోస్ట్ యూనివర్శిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చిందన్నారు.

## నేడు ఆంజనేయస్వామి శోభాయాత్ర



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** స్వర్ణముఖినది తీరంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి కలశమాల శోభాయాత్ర నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కలశ యాత్రలో పాల్గొనదలచిన ఆంజనేయ స్వామి భక్తులు వారి కలశజలాలను స్వయంగా వారే తీసుకుని రావాలని కమిటీ వారు కోరారు. అదేవిధంగా జూన్ 1వ తేదీన సింధూరంతో సామూహిక సహస్రనామార్చన కార్యక్రమం, అదేవిధంగా రెండవ తేదీన అగ్రహార పేటలోని ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మధ్యాహ్నం అన్నదానం నిర్వహించబడునని కనుక భక్తులు పై కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు అందుకుని స్వామి వారి దయకు ప్రీతిపాత్రులు కావాలని కోరుతున్నారు.

# సజ్జల మాటలు బెట్టింగులకు దారితీస్తాయి

### ఆరణికి 20వేల ఓట్ల మెజారిటీ కాయం.. రాష్ట్రంలో 140 సీట్లతో కూటమి ప్రభుత్వం
### అధికార హెూదాలో మీడియా ముందుకొస్తా.. మీడియాతో కిరణ్ రాయల్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** 9న జగన్ సీఎంగా వైజాగ్‌లో ప్రమాణస్వీకారం చేస్తారని, ఇందుకోసం ఇప్పటికే వైసీపీ క్యాడర్ హెూటల్లు, రైళ్లు బుకింగ్ చేసుకున్నారని సజ్జల రామ కృష్ణారెడ్డి మాట్లాడిన మాటలు బెట్టింగులకు దారి తీస్తాయని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ అన్నారు. గురువారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిరణ్ రాయల్ మాట్లాడుతూ ఇదే తన ఆఖరి మీడియా సమావేశం అని, అధికారంలోకి వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడుతానని వెల్లడించారు. జనసేన నాయకులు కౌంటింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని నాగబాబు సూచిస్తే....ఉస్తాద్ ఫైల్మాన్ లను దించి కౌంటింగ్ కేంద్రాల వద్ద విద్వాంసాలు సృష్టించేలా సజ్జల మాటలు రెచ్చగొట్టేలా ఉన్నాయని, సజ్జల మాత్రం బెదిరించి కౌంటింగ్ చేయాలని అనుకుంటున్నారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ సజ్జల మాట్లాడిన మాటలను ఖండించారు. 4న వచ్చే ఫలితాలలో వైసిపి విజయం సాధిస్తే రాజకీయాలకు స్వస్తి చెప్పి 9న జగన్ ప్రమాణ స్వీకార ఆహ్వానం పోస్టర్లు తిరుపతి నుంచి వైజాగ్ వరకు అంటిస్తానన్నారు. కుటమి అధికారంతో తాడేపల్లి పాలస్ ఎగిరిపోతుంటే...సజ్జల మీడియా ముందు భజన చేస్తున్నారని విమర్శించారు. రోజా అవ్వ పైన ఎవరు బెట్టింగ్ వేయడం లేదని, ఆమె వేస్తే నేను వేస్తానన్నారు. 96 గంటలకు తర్వాత ఏపీ ప్రజలు కూటమిని గెలిపించారని దేశం మొత్తం తెలుస్తుందన్నారు. 4న వచ్చే ఫలితాలలో ఎన్డీఏ కూటమి 140 పైగా సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ కోరుకున్న విధంగా రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. తిరుపతిలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు 20 వేల పైన మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ఇదే తన చివరి మీడియా సమావేశం అని, అధికారంలోకి వచ్చిన తర్వాత మీడియా ముందుకొస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిని, హేమ కుమార్, పార్థు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# శ్రీమేధా గురు దక్షిణామూర్తికి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీ మేధా గురుదక్షిణామూర్తికి గురువారం సందర్భంగా దక్షిణామూర్తి స్వామికి ఆలయ అర్చకులు కరుణాకరన్ గురుకుల్ గురుదక్షిణ మూర్తి స్వామి వారి సన్నిధానం వద్ద కలశ ప్రతిష్ట ఏర్పాటు చేసి వినాయకుని పూజ, కలిశ పూజ పలు వైదిక క్రతువులను వైభవంగా నిర్వహించి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ గురుదక్షిణామూర్తి స్వామివారికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ్ల జలాలతో స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. తదుపరి దక్షిణామూర్తి స్వామివారికి పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలు మరియు స్వర్ణ ఆభరణాలతో శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామివారినిశోభమయంగా అలంకరించి విశేష పూజలు ధూప దీపనైవేద్యాలు సమర్పించారు. వేద మంత్రాలు మధ్య స్వామివారికి 108 దీపాలు పర్వత హారతి,చక్ర హారతి కుంభహారతి మహా మంగళ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమించినవారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని ఆర్కే విబిపేట పరిధిలో ఉన్న రాజుల కండ్రిక దళితవడ గ్రామంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో. ఇండ్లు మంజూరు చేశారని, మంజూరు చేసిన దాంట్లో ఇండ్లు నిర్మించుకున్నారు. కొంతమందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, ఇల్లు కట్టుకోవడం కూడా పూర్తి చేశారు.కొంతమంది అధికార పార్టీ నాయకులు మిగిలి ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకునే పనిలో ఉన్నట్టు సమాచారం.,దీన్ని జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ తీవ్రంగా ఖండిస్తోంది.మండల తాసిల్దారు లలిత కుమారికి గురువారం కార్యాలయంలో వినతి పత్రం కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే వారి మీద క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్వేటినగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, ఉపాధ్యక్షులు సూర్య నర్సింహులు, నాయకులు నాదముని, తులసి, ఉదయ్ పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** స్థానిక బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.



# సీతమ్స్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక సీతమ్స్ కళాశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కలవ కుంట యోగప్రసాద్‌కు మల్టీ బ్యాండ్ అప్లికేషన్స్ కోసం ప్యాచ్ బెస్ట్ స్టాక్టల్ యాంటెనా యొక్క డిజైన్ విశ్లేషణ" అనే అంశంపై డా, అనిత ని ఆర్, ఎంబీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్, బెంగళూరు వారి ఆధ్వర్యంలో రాయలసీమ యూనివర్సిటీ, కర్నూలు ద్వార డాక్టరేట్ పట్టాను సాదించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల పేరును ఇనుమడింప చేసినందుకు సీతమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్, ఎసి వెంకట చలపతి, అధ్యాపకులు కళాశాల యాజమాన్యం కలవ కుంట యోగప్రసాద్‌ను అభినం దించారు.

# ఎపీటీఎఫ్-1938 రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** కృష్ణా జిల్లా గుడివాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ నందు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ - 1938 రాష్ట్ర నూతన కార్యవర్గం ఏకగ్రీవం గా ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యవర్గంలో గూడూరు, చిల్లకూరు మండలలాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు చోటు దక్కడంతో గూడూరు, చిల్లకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. గుడివాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశములో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయటం జరిగిందని, అందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా చెన్నూరు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సంచి చిరంజీవి రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నెల్లటూరు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ని చేస్తున్న షేక్ బాబు, అలాగే రాష్ట్ర ఎన్నికల కమిటీ మెంబర్ గా పాలిచెర్ల వారి పాలెం ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్ శివరామిరెడ్డి ఎన్నిక కావడం పట్ల గూడూరు డివిజన్ ఎపిటిఎఫ్ నాయకులు ఎం రమణయ్య, ఎం జైపాల్ రెడ్డి, ఎ భాస్కర్ రెడ్డి, బి శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు.







# మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

## - పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలి
## - డీఈవో శేఖర్



మధ్యాహ్నం భోజనం కార్మికులతో మాట్లాడుతున్న డీఈవో శేఖర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించి విద్యార్థులకు అందించాలని తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ అన్నారు. ఏర్పేడు మండల కేంద్రం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం సమావేశపు మందిరంలో మండల విద్యాశాఖాధికారులు ప్రేమలత,దయాకర్ ల ఆధ్వర్యం లో రాష్ట్ర మధ్యాహ్న భోజనం కార్యాలయ అధికారుల ఉత్తర్వుల మేరకు మండలం లోని మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ విచ్చేసి మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పిల్లల కోసం రోజుకొక మెనూ పాటిస్తూ బలవర్ధకమైన ఆహారం నాణ్యం గా వండి అందించాలని ఇందుకోసం తిరుపతి తాజ్ హోటల్ వారు తయారు చేసిన వంటల మెనూ వీడియో లను అందరూ చక్కగా వీక్షించి పిల్లలకు భోజనం అందించాలని పిలుపు నిచ్చారు..మండల విద్యాశాఖాధికారులు దయాకర్,ప్రేమలత లు మాట్లాడుతూ మన మండలం లో మధ్యాహ్న భోజన కార్మికులు వంటలో నాణ్యత పాటించి జిల్లాలో మన మండలానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఎంఈఓ-2 ఎ. దయాకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోజువారీ మెనూ తయారీ గూర్చి వివరించడమైనది. ఏర్పేడు మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, శుచికరమైన భోజనాన్ని అందించాలని వంట కార్మికులను ఆదేశించారు. వంట కార్మికులకు మధ్యాహ్నం భోజనాలను ఏర్పాటు చేయడమైనది. అనంతరం వంట కార్మికులకు వంటల పోటీలను నిర్వహించడమైనది. ప్రాథమిక పాఠశాల, ఏర్పేడు వంట కార్మికురాలికి మొదటి బహుమతిగా చీరను, పంగూరు, కాట్రకాయల గుంట ప్రాథమిక పాఠశాలల వంట కార్మికులకు ద్వితీయ, తృతీయ బహుమతులుగా జాకెట్ పీస్ లను అందించారు. శిక్షణకు విచ్చేసిన మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఎం.ఈ. ఓ లు భోజనం పెట్టి కర్తవ్య బోధ చేశారు.మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్ లను అధికారులు పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు..కార్యక్రమం లో సి.ఆర్. పి లు,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది,మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపండి

## - వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి

**వాకాడు మేజర్‌న్యూస్:** మండలంలో ఈ వేసవి సీజన్‌లో ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి కోరారు.వాకాడు లో గురువారం జరిగిన వాకాడు మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సాధారణ సమావేశానికి వాకాడు మండల పరిషత్ అధ్యక్షురాలు కొడవలూరు అనసూయమ్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కొడవలూరు దామోదర్ రెడ్డి, వాకాడు వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారించాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు సూచించారు. గత ఏడాది డిసెంబర్ నెలలో సంభవించిన భారీ వర్షాలు, వరదల వలన రోడ్లు ధ్వంసమైనాయి. ఆ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ అధికారులు, విత్తనాలు, ఎరువులను విరివిగా నిల్వ ఉంచాలని అజిత్ కుమార్ రెడ్డి కోరారు. మండలం అంతా ఉపాధి పనులు జరుగుతున్నాయంటు న్నారు. పూడి రాయిదొరువు గ్రామంలో ఎక్కడ ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయో తెలపాలని ఆ పంచాయతీ గ్రామ ఉపసర్పంచ్ బూదనం వెంకటరత్నం ప్రశ్నించారు. ఆ పనులు ఇష్టారాజ్యంగా చేస్తూ, వ్యవహరిస్తున్నారు పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్న, పనులు చేపట్టడం లేదని ఆరోపించారు. దీనిపై దామోదర్ రెడ్డి జోక్యం చేసుకొని వెంటనే అక్కడ పనులు చేపట్టాలని ఎంపీడీవోకు సూచించారు. చేస్తున్న పనులపై పర్యవేక్షణ కూడా లేదని గ్రామ ఉప సర్పంచ్ ఆక్షేపించారు. ఈ సమావేశంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు దువ్వూరు విజయ భాస్కర్ రెడ్డి, వాకాడు మండలపరిషత్ ఉపాధ్యక్షులు వాటంగారి వెంకటరమణయ్య, కారికాటి నిర్మల, ఏఎంసీ చైర్పర్సన్ వాకాటి నాగభూషణమ్మ, ఎంపీటీసీలు పుత్తేటి కృష్ణారెడ్డి, పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ మధుసూదన్ రెడ్డి, ఏనుగు సుధాకర్ నాయుడు, నల్లారెడ్డి అనిల్ రెడ్డి, దువ్వూరు విజయ్ కుమార్ రెడ్డి, మల్లాపు నాగరాజు, మారంరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పాలక వర్గ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# భోజన నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి పోషణ్ పథకం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రతి విద్యార్థికి అందించాలని తెలిపారు. వంటవారు అవగాహన కలిగి ఉండి, ప్రభుత్వం వారు అందించే మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. విద్యార్థుల పోషణ,ఆరోగ్యపై దృష్టిని పెట్టి ప్రభుత్వం వారు పోర్ట్ ఫైడ్ రైసు విద్యార్థుల కొరకు అందించడం జరుగుతున్నదని తెలిపారు. చిక్కి కోడిగుడ్డు వంటి పోషక విలువలు కలిగిన వాటిని విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మనోజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని 79 ప్రభుత్వ పాఠశాలలో 141 మధ్యాహ్న భోజన నిర్వాహకులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి పోషణ ద్వారా మంచి పోషక విలువలు కలిగిన భోజన సౌకర్యాలను కలిగిస్తున్నదని తెలిపారు. మెనూ ప్రకారం ప్రతి పాఠశాలలో తప్పక పాటిస్తూ విద్యార్థులకు అసౌకర్యం కలిగించకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజన అందించాలని తెలిపారు. ప్రతి వంట వారు కూడా పరిశుభ్రతను కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం తాసిల్దార్ లలిత కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో భాగంగా సకాలంలో రైస్‌ను అందించే విధంగా చొరవ చూపుతామని తెలిపారు. రాగి ,జాంగ్రీ సకాలంలో డీలర్ల ద్వారా ప్రతి పాఠశాలకు అందే విధంగా చూస్తామని తెలిపారు.



## తూకాల్లో మోసం చేస్తే చర్యలు

**- లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్‌స్పెక్టర్ భరత్ కుమార్**



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** తూకం, కొలతల్లో మోసాలు జరిగితే శాఖ పరంగా వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని రైతు బజార్లో లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు రైతులకు, వినియోగదారులకు అవగాహన కల్పించారు రైతు బజార్లో వ్యాపారాలు చేస్తున్న దుకాణాలను పరిశీలించి వారు వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాటాలు, తూకం రాళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎలక్ట్రానిక్ కాటాలను తూనికలు కొలతల విభాగం అధికారులకు చూపి రెన్యువల్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వ్యాపారస్తులు వినియోగించే తూకం రాళ్ళను అధికారులకు చూపి వారి పరిశీలన అనంతరం ఆమోదం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.వ్యాపారస్తులు వినియోగదారులకు సరైన తూకం, కొలతలతో వస్తువులు విక్రయించాలని లేనిపక్షంలో శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అగ్నిప్రమాదాలపై మాక్ డ్రిల్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండగంగమ్మ దేవస్థానంలో అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఏవిధంగా ఎదుర్కోవాలని బోయకొండ ఆలయ సిబ్బందికి, పోటు సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి, అర్చకులకు అగ్నిమాపక సిబ్బంది తెలియజేశారు. ఈ మధ్య పిడుగు పాటుకు కార్యాలయంలో వస్తువులు కాలిపోయిన విషయం తెలిసినదే. గతంలో గనుక సెక్యూరిటీ సిబ్బందికి దీనిపైన అవగాహన ఉండి ఉంటే అప్పుడు అంతటి ప్రమాదం జరిగి ఉండేది కాదు. దీనికోసం దేవస్థాన కార్యాలయ కార్యనిర్వహణాధికారి జిల్లా అగ్నిమాపక అధికారిని కోరగా చిత్తూరు జిల్లా అగ్నిమాపక అధికారి పెద్దిరెడ్డి, పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు. అగ్నిమాపక సిబ్బంది బోయకొండ గంగమ్మదేవస్థానానికి వచ్చి సిబ్బందికి, సెక్యూరిటీ వారికి, పోటు సిబ్బందికి, అర్చకులకు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా నడుచుకోవాలి, ఎలా అప్రమత్తమై అగ్నిప్రమాదాన్ని ఎదుర్కొవాలి అని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంతే కాకుండా నైట్ వాచ్ మెన్ లకు రాత్రులలో గస్తీ తిరగడానికి నూతన టార్చ్ లైట్లు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి, చైర్మన్ నాగరాజ రెడ్డి ,టెంపుల్ ఇన్స్పెక్టర్ వీరకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## 2 వ తేదీ ఉచిత కంటి పరీక్షలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షలకు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వారికి డాక్టర్ పరిశీలించి కంటి ఆపరేషన్ కొరకు ఎంపిక చేయబడును. ఉదయం నుండి సాయంకాలం వరకు రిక్రియేషన్ క్లబ్‌లో ఎంపిక కాబడిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ తట్ట దుప్పటి వారి వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, టీ.కే షణ్ముగం, ఉపాధ్యక్షులు చిదంబరం బాబు, సభ్యులు ఏరు గుత్తి బాలాజీ, ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పోలీసుల కార్డన్ సెర్చ్



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో టిడ్కో గృహాల వద్ద పోలీసుల కార్డన్ సెర్చ్ నిర్వహించారు. స్థానిక ప్రజలచేత అవగాహన కల్పించే దిశగా ప్రతిజ్ఞ చేయించి మేమున్నాం అంటూ పోలీస్ శాఖ తరపున భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి ఆద్వర్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లో గూడూరు పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపడుతోందని... టిడ్కో గృహాల వద్ద తనిఖీల్లో 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని వాటి ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయన వెంట ఒకటవ రెండవ పట్టణ సీఐ లు పాపారావు , రవికిరణ్, ఎస్సైలు మనోజ్ కుమార్ , సుధీర్ కుమార్, శ్రీహరిబాబు పలువురు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## జూన్ నెల పెన్షన్లు బ్యాంక్ అకౌంట్‌లోనే



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువల్ల జూన్ నెలలో కూడా టెన్షన్ దారులకు వారి వారి బ్యాంక్ అకౌంట్‌లోనే పెన్షన్ సొమ్మును జమ చేస్తారని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల నియమావళి లో భాగంగా పట్టణంలోని పెన్షన్ దారులకు వారి బ్యాంకు అకౌంట్లో పెన్షన్స్ జమ చేస్తారని, బ్యాంక్ అకౌంట్‌లో లేని వారు, అనారోగ్యం వంటి వివిధ కారణాలతో బ్యాంకుల వరకు వెళ్లలేని వారికి ప్రభుత్వ సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకి పెన్షన్లను అందజేస్తారని కమిషనర్ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎస్ఎస్సీ బోర్డు తప్పిదం-తల్లిదండ్రుల ప్రోత్సాహం

**-రీ వ్యాల్యుయేషన్‌లో అసలు మార్కులు**
**- ఆనందంలో విద్యార్థి, తల్లిదండ్రులు**



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎస్ఎసీ బోర్డు అనాలోచిత నిర్ణయాలు కొందరికి శాపంగా మారుతున్నాయి. ఐదు సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులు సాధించిన ఓ విద్యార్థి ఒక్క సబ్జెక్టులో ఫెయిల్ ఎలా అవుతారన్న బోర్డు అధికారులకు కనీస ఆలోచన లేదా అని విద్యార్థి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేయగా అధికారుల పొరపాటు లెక్కలు బయటపడ్డాయి. ఒక్క సబ్జెక్టులో 17 మార్కులు వచ్చాయని పేర్కొన్న బోర్డు రీవాల్యు యేషన్ తర్వాత ఏకంగా ఆ మార్కులను 75 వచ్చాయి అంటూ పేర్కొనడం గమనార్హం. వివరా ల్లోకి వెళితే... గూడూరు పట్టణంలో నివాసం ఉం టున్న పరిమళ లక్ష్మీ బాలాజీ, శశికళ కుమారుడు కుషల్ శ్రీనివాస్ 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను స్థానిక శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో విద్యనభ్యసించారు. చదువులో ప్రతిభ కనబరిచి అన్ని సబ్జెక్టు లోనూ మంచి మార్కులు సాధించారు. తెలుగులో 96, ఇంగ్లీషులో 98 సోషల్ లో 93 మ్యాక్స్, సైన్స్‌లో 100కి 100 మార్కులు సాధించారు. అయితే ఒక హిందీలో మాత్రం 75 మార్కులు సాధించినా ఎస్ఎస్సి బోర్డు నిర్వాకంతో కేవలం 17 మార్కులు సాధించి ఫెయిల్ అయినట్లు ఫలితాలను వెల్లడించారు. దీంతో విద్యార్థి తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. విద్యార్థి ఆందోళన గమనించిన తల్లిదం డ్రులు సర్ది చెప్పారు. విద్యార్థి చదువుపై ఉన్న నమ్మకంతో రీవాల్యు యేషన్‌కు దరఖాస్తు చేశారు. ఈ రీ- వాల్యుయేషన్ అనంతరం విద్యార్థికి హిందీలో 17 మార్కులు బదులుగా 75 మార్కులు పొందు పరిచి ఆ విద్యార్థిని పాసైనట్లు ఫలితాలు వెల్లడించారు. దీంతో విద్యార్థి తో పాటు తల్లిదండ్రులు తమకు న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే చదువులో రాణించే విద్యార్థి ఇలాంటి తప్పుడు ఫలితాలతో అనాలోచిత నిర్ణయాలు తీసుకుని ఉంటే ఎవరు బాధ్యులు అని ఆ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి ఏ విద్యార్థికి రాకుండా ఎస్ఎస్సీ బోర్డు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. 60 శాతం మార్కులు పైగా అన్ని సబ్జెక్టుల్లో వచ్చి, ఒకటి రెండు సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చి ఉంటే ఆ విద్యార్థి ఫలితాలు తాత్కాలికంగా నిలిపి పునః పరిశీలించాక విద్యార్థుల ఫలితాలను వెల్లడిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని వారు భావిస్తున్నారు. ఆ దిశగా ఎస్ఎస్సి బోర్డు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# హెూటల్ మేనేజిమెంట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** భారత పర్యాటక, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టేట్ ఇనిస్టిట్యూట్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రిషియన్లో 2024-25 ఏడాదికి హెూ బేసినిజ్ మెంట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ఇనిస్టిట్యూట్లో బీఎస్సీ, క్రాఫ్ట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్, పెటీసరీ, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుడ్ అంగ్ వరిత వస్వంటి కోర్సులో అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించడం జరుగుతోందన్నారు. మూడేళ్ల బీఎస్ హెచ్ అండ్ హెచ్ఎ కోర్సుకు ఇంటర్లో 50 శాతం మార్కులు పైన సాధించిన వారు అర్హులని తెలిపారు. లాగే క్రాఫ్ట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పెటిసరి కోర్సుకు ఎస్ఎస్సీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ ఎస్ఎస్సీ ఉత్తీర్ణత అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందిన పూర్తి చేసిన వారికి రాష్ట్ర పర్యాటక శాఖ హెూటల్స్, ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్స్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే బ్యాంక్ లోన్ సదుపాయం, రవాణా సదుపాయం సౌకర్యం ఉంటుందన్నారు. అంతేకాక బాల బాలికలకు వేరు వేరుగా హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆ సక్తి గల వారు జూన్ 21వ తేదీలోపు తమ దరఖాస్తులను కళాశాలకు పంపివలసి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కే శివరామకృష్ణ, ఎస్ భార్గవి, ఎన్ శివరామకృష్ణ చౌదరి, వై సునీత, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** జిల్లాలోని పలు ప్రాంతాల్లో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తెలిపారు. 54 ఏళ్ల కిందట 1970 సంవత్సరంలో సిఐటియు ఏర్పడిందని అప్పటినుంచి నేటి వరకు కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు నడుపుతోందని ఆయన వివరించారు. తిరుపతి నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో గురువారం ఉదయం సిఐటియు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించామని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పూర్వ ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటయ్య పతాకావిష్కరణ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి కందారపు మురళి ప్రసంగిస్తూ సిఐటియు దేశంలో,రాష్ట్రంలో అనేక పోరాటాలు చేపట్టిందని కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పెద్దపెద్ద త్యాగాలను చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు,ఆర్.లక్ష్మి,. టి.సుబ్రమణ్యం, రామకృష్ణ,మాధవ్, వేణు,బాలాజీ,అక్బర్, తంజావూరు మురళి, ఆనంద్,అశోక్,ప్రసూన, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఐక్య పోరాటాల రథసారథి సీఐటీయూ**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కార్మికుల ఐక్య పోరాటాల రథసారథి సిఐటియు అని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆ సంఘం 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరం వేదికగా ఐక్య పోరాటం అనే నినాదంతో సిఐటియు ఏర్పడిందని గుర్తు చేశారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న రోజువారి సమస్యలపై నికరంగా నిలబడి పోరాటం కొనసాగిస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అని కొనియాడారు. మోడీ పాలనలో కార్మిక హక్కులపై దాడి పెరిగిందనీ, 44 కేంద్ర కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిందంటూ మండిపడ్డారు. ఆర్టీసీ మనుగడకే ప్రమాదకరమైన మోటార్ వాహన చట్టానికి సవరణ చట్టం చేసిన బీజేపీకీ, దానికి వంతపాడే కార్పొరేట్ శక్తులు, రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, అన్వర్ బాషా, వెంకటేష్, రాజా, గురునాధం తదితరులు పాల్గొన్నారు.






శ్రీకాళహస్తిలో సీఐటీయూ జెండా ఎగరవేస్తున్న ఏ పుల్లయ్య

# ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లను చేయవలసిందిగా సిబ్బందికి జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ తెలిపారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలో తగు భద్రతా ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని, పూర్తి నిఘా నీడలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఓట్ల లెక్కింపుకు కేటాయింపబడ్డ సిబ్బంది వారికి కేటాయించ బడిన కౌంటింగ్ హాల్‌కు సులువుగా చేరుకునే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లు, తాగునీరు అనుమతిలేదని కౌంటింగ్ కేంద్రం వెలుపల తాగు నీటిని ఏర్పాటు చేయాలని, ఫోన్‌లు డిపాజిట్ చేసుకునేందుకు కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా ఆర్‌ఓలు ముందస్తుగా వారి నియోజకవర్గాలలో ఏర్పాట్లను పరిశీలించుకుని ఎక్కడా లోటుపాట్లు లేకుండా అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అల్పాహారం, భోజనం ఏర్పాట్లకు సంబంధించి ఏజెంట్లకు, కౌంటింగ్ సిబ్బంది, మీడియాకు వేరువేరుగా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కౌంటింగ్ కేంద్రంను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మీడియా సెంటర్‌లో ఎల్‌ఈడి స్క్రీన్, టివిలు, కంప్యూటర్‌లు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.. దీనితోపాటు ఈవీఎం లను పోస్టల్ బ్యాలెట్‌లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ వెంట పిఆర్, ఆర్‌బిఎస్‌సిలు చంద్ర శేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, పూతలపట్టు ఆర్ ఓ చిన్నయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అమిత్ షాకు రాటకొండ ఘన సన్మానం

**తిరుపతి మున్సిపాలిటీ మేజర్‌న్యూస్ :** కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షాకి తిరుపతి విమానాశ్రయంలో ఘనస్వాగతం చివరి ఎన్నికల ప్రచారం ముగించుకుని శ్రీవారి దర్శనార్థం రెండు రోజులు పర్యటనకు కుటుంబ సమేతంగా విచ్చేసిన కేంద్ర హెూం మంత్రివర్యులు అమిత్‌షాకి తిరుపతి విమానాశ్రయంలో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు స్వాగతం పలికిన వారిలో బిజెపి చిత్తూరు జిల్లా ఇన్చార్జి రాటకొండ విశ్వనాథ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప సీనియర్ బిజెపి నాయకులు శాంత రెడ్డి చామంతి శ్రీనివాస్ జిడి వర ప్రసాద్ ఉన్నారు.



# జూన్ నెల సామాజిక పెన్షన్‌లు బ్యాంక్ ఖాతాలకు జమ

**బ్యాంక్ అకౌంట్లు లేని వారికి , 80 సం.లు దాటిన వృద్దులకు, ఇతర రాష్ట్రాలలోని కో-ఆపరేటివ్ బ్యాంకులలో ఖాతా వున్న వారికి సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే పెన్షన్‌ల పంపిణీ**

**జిల్లాలో 2,69,684 మంది లబ్దిదారులకు సుమారు రూ.80.25 కోట్లు పంపిణీ**

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**

జిల్లాలో 2,69,684 మంది లబ్దిదారులకు సుమారు రూ. 80.25 కోట్లు సామాజిక భద్రత పెన్షన్లు జూన్ 1 నుండి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం దృష్ట్యా మే మాసానికి చెందిన జూన్ నెలలో పంపిణీ చేయాల్సిన సామాజిక పెన్షన్ నగదును ఆధార్ లింక్డ్ బ్యాంక్ అకౌంట్లు ఉన్న లబ్ధిదారులకు డిబిటి ద్వారా వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని, సచివాలయాలకు వారు పెన్షన్ కొరకు రానవసరం లేకుండా ఆధార్ నెంబర్‌తో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్లకు పెన్షన్ లను డిబిటి పద్ధతి ద్వారా నేరుగా జమ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్‌ల కింద జూన్ నెలలో 2,69,684 మంది లబ్దిదారులకు సుమారు రూ. 80.25 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, 1,95,865 లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్లు ఆధార్ నెంబర్‌తో లింక్ అయి ఉన్నాయని, వీరికి డిబిటి ద్వారా జూన్ 01 వ తేదీన పెన్షన్ నగదు జమ చేయడం జరుగుతుందని, మిగిలిన 73,819 మందికి సైతం జూన్ 01 వ తేదీనే సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షనర్ల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం ఎంపిడిఓ, మునిసిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో ఆయా సచివాలయ సిబ్బంది ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. పెన్షన్ నగదు విత్ డ్రా చేసుకోవడానికి బ్యాంక్ ల వద్ద ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ ల పంపిణీ పై పూర్తి పర్యవేక్షణ ఉంటుందని, వీలైనంత త్వరగా పెన్షన్ ల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కావున సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు పెన్షన్ కొరకు వ్యయ ప్రయాసలకోర్చి సచివాలయానికి రానవసరం లేదని కలెక్టర్ తెలిపారు.



# నగరంలో ఫ్లాగ్ మార్చ్

**- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని హెచ్చరిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ**

**- కౌంటింగ్ దృష్ట్యా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తిరుపతి వెస్ట్ పోలీసులు సమస్యాత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా నిలువరించాలనే ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తిరుపతి సబ్ డివిజన్, తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంద్రా నగర్, పల్లె వీధి, గిరిపురం, ఎల్‌ఐసి రోడ్డు, పరసాల వీధి, నెహ్రూ నగర్, కోలా వీధి తదితర ప్రాంతాలలో ఎస్సై బాలరాజు ఆధ్వర్య ంలో గురువారం సాయం త్రం పోలీసులు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. స్థానికులతో సమావేశమై జూన్ 4వ తేదీ వరకు ఎలక్షన్ కోడ్‌తో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవని తీవ్రంగా హెచ్చరిం చారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ, పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిఐఎస్‌ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



# కౌంటింగ్ ప్రక్రియకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు

**- జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు పూర్తి**

**- ట్రబుల్ మాంగర్లు పై ప్రత్యేక దృష్టి**

**- ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వాటిని అధికమించి, శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు సంసిద్ధం**

**- జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు హెచ్చరిక**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో అమలు అవుతున్న భద్రతా ఏర్పాట్ల గురించి సమీక్ష చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు హాజరయ్యారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కౌంటింగ్ రోజు గానీ, ఆ తర్వాత రోజులలో గానీ జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక మేరకు పక్కాగా కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 135 సమస్యా త్మక గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు సాయుధ పోలీసులతో పోలీసు పికెట్లను ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ.బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సహాయక రంగా 250 మంది పోలీసులతో అత్యవసర విభాగం ఏర్పాటు. జిల్లాలో ఎక్కడ ఏమి జరిగినా నిమిషాలలో చేరుకునే విధంగా భద్రతా చర్యలు. పోలింగ్ ప్రక్రియకు ఎవరైనా ఆటంకం కలిగించాలని ప్రయత్నిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు. కౌంటింగ్ కేంద్రం అయిన శ్రీ పద్మావతి మహిళాయూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు రెండు కిలోమీటర్ల పరిధి మేర నోఫ్లయింగ్ జోన్‌లుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఉన్నాయి. ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు కార్యాచరణను వివరించారు. ఈ కార్య క్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్పీ సరిత, అదనపు ఎస్పీలు వెంకట రావు పరిపాలన, విమల కుమారి నేర విభాగం, జిల్లాలోని డిఎస్పీలు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

నేటి దినపత్రిక సూర్యలో జర్నలిజంలో ఆసక్తి కలవారు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి నాయుడుపేట, దొరవారి సత్రం, సూళ్లూరుపేట, ఓజిలి. వెంకటగిరి నియోజకవర్గం నుండి బాలాయపల్లికి ఇంచార్జ్‌లు కావలెను. మరిన్ని వివరాల కొరకు కింద కనబరచిన వారిని సంప్రదించగలరు.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## ఆర్థిక సహాయం పంపిణీ

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని తిప్పగుంటపాలెం గ్రామంలో బుధవారం రాత్రి గాయం వరమ్మ భర్త సుబ్బయ్య అనువారు పూరి గుడిసె ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల అసంపూర్తిగా తగలబడిన పోయింది. నిరుపేదలైన కారణంగా గురువారం చిల్లకూరు తహశీల్దార్ వారు వారి ఇంటిని పరిశీలించి బియ్యం 25 కేజీలు, కూరగాయలు, నిత్యావసర సరుకులు, రూ.5,000ను వారికి సహాయంగా అందజేశారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భవాదినోత్సవం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి. సిఐటియు, సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యాల యం ఆవరణంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, సీనియర్ నాయకుడు టీ.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 1970 మే 28 నుండి 30వ తేదీ వరకు కలకత్తాలో కార్మిక సంఘాల మహాసభలో సిఐటియు ఆవిష్కరించబడిందని తెలిపారు.ఐక్యత పోరాట వినాదాలతో ఏర్పడిందని, ఆనాటి నుండి సి.ఐ.టి.యు నాయకత్వం సాధించుతూ కార్మిక సంఘాల మధ్య ఐక్యతను సాధిస్తూ పోరాటాలు నిర్వహిస్తూ ఉందని తెలిపారు. 1974 లో 22 రోజులు పాటు జరిగిన రైల్వే సమ్మెలో 101 సంఘాల ఐక్యతతో జరిగిందని పేర్కొన్నారు., ఆ నేపథ్యంలోనే సి.ఐ.టి.యు కేంద్ర కార్మిక సంఘాలను కలుపుకొని కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ వస్తూ ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి.శివకుమార్, పామంజి మణి, బి.వి.రమణయ్య, యస్.సురేష్, పుట్టా. శంకరయ్య, అడపాల ప్రసాద్, గుర్రం రమణయ్య, బి. నారాయణ, సుబ్బయ్య,బి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.




### నాణ్యమైన భోజనం వడ్డించి

## చిన్నారుల ఆరోగ్యం పరిపుష్టి చేయాలి

**ఐరాల, మేజర్ న్యూస్ :** ఐరాల విద్యాశాఖ అధికారి కార్యాలయము నందు గురువారం మధ్యాహ్న భోజన కార్మికులకు ఐరాల మండల ఎంఈఓ లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల సి సి హెచ్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంఈవోలు రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన మెనూ, వసతి, భోజనం వండే విధానం, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన పోషక ఆహారంతో కూడిన భోజనం తయారు చేసేందుకు సిద్ధం చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు వండే భోజనం గ్యాస్ పైనచేయాలని, ప్రభుత్వం అందజేసిన వంట సామాన్లను వాడాలని అన్నారు.రాష్ట్రస్థాయిలో మధ్యాహ్నం భోజనం పై శిక్షణ పొందిన శ్రీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం భోజనం వండడం గురించి తెలియజేస్తూ మరింత వివరంగా కళ్ళకు కట్టే విధంగా మధ్యాహ్నం భోజనాన్ని తయారు చేసే విధానాన్ని వీడియోలు ద్వారా వివరించారు. దీనితోపాటు మెనూ ప్రకారం ఆరు రోజులు వంటకాలపై వంట కార్మికులకు పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎంఈఓ లు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది మరియు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు..

## కాణిపాకం వరసిద్ధుని హుండీ లెక్కింపులో చేతివాటం

- ఆలయ ఈవోపోలీసులకు ఫిర్యాదు

**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈవో వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. అయితే హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవస్థాన సిబ్బంది తోపాటు, క్షుణ్ణంగా తనిఖీ చేయడానికి బ్యాంకు సిబ్బందిని అనుమతిస్తారు. ఈ నేపథ్యంలో చిత్తూరు నగరంలోని కట్టమంచికి చెందిన ఆంధ్ర బ్యాంక్ అప్రైజర్ గా పనిచేస్తున్న ప్రకాష్ చేతివాటం ప్రదర్శించి 100 గ్రాముల బంగారు బిస్కెట్ను సంచిలో దాచుకోవడం సీసీ కెమెరాల ద్వారా ఆలయ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమంలో 100 గ్రాములకు పైగా 10 లక్షల విలువైన బంగారు బిస్కెట్లను తస్కరించినట్లు సమాచారం రావడంతో... ఆ అధికారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి విచారణ చేపడుతున్నారు. దీనిపై వివరాలు తెలియాల్సి ఉంది. నిందుతుని పై కాణిపాకం పోలీసులకు ఆలయ ఈవో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈవో పిర్యాదు మేరకు నిందుతుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

### తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో దారుణం

## యువతిపై అత్యాచారం ఘటనపై మహిళా కమిషన్ సీరియస్

**సుళ్ళూరుపేట, మేజర్‌న్యూస్:** స్నేహితుడిని కట్టేసి యువతిపై అత్యాచారం ఘటనపై మహిళా కమిషన్ సీరియస్. సుమోటో గా కేసు నమోదు.జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మహిళా కమిషన్ చైర్ పర్సన్.గజ్జల వెంకటలక్ష్మి. నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని, వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఎస్పీకి మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల లక్ష్మి ఆదేశించారు. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ తో మాట్లాడుతూ యువతికి ప్రభుత్వ వసతి సదుపాయం కల్పించి, కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. వివరాలు మేరకు నెల్లూరుజిల్లాకు చెందిన యువతి యువకులు స్థానిక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ సహజీవనం సాగిస్తున్నారు. యువకునికి ఎడుమలై, బాలాజీ స్నేహితులు. యువకునితో పాటు మద్యం తాగిన స్నేహితుడు ఏడుమలై యువతి పుట్టినరోజుకు కొరిడి శివాలయంకు వెళ్దామని యువకునికి స్నేహితులు నమ్మబలికారు. ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న యువతి రాకతో పులికాట్ తీరం వైపు బయలుదేరిన స్నేహితులు. దామరాయ వద్దకు వెళ్ళగానే స్నేహితుడిని చొక్కాతో కట్టివేసిన స్నేహితులు ఏడుమలై, బాలాజీ. బాలాజీ కాపలా ఉండగా




ప్రియురాలు (20) సంవత్సరాలు బెదిరించి అత్యాచారం చేసిన ఏడుమలై. ఇలాంటి కామాంధులకి కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని తిరుపతి జిల్లా ఎస్పీని కోరిన చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి.

## హనుమాన్ జయంతి ఉత్సవాలు



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు మాళవ్యా నగర్లోని శ్రీరామరక్ష కుటీరంలో శుక్రవారం నుంచి 54వ శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు శ్రీరామరక్షా సేవా సంఘ కార్యవర్గ సభ్యులు తెలిపారు. కుటీరంలో గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో కార్యక్రమ వివరాలను తెలిపారు. శుక్రవారం ఉదయం అంకురారోహణము, కలశ స్థాపనతో ఉత్సవాలు ప్రారంభ మవుతాయని తెలిపారు. శ్రీ హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర నాగవల్లిదళ సామూహిక అర్చనలు చేపట్టనున్నారు. కార్యక్రమాలలో భాగంగా శ్రీ సీతారామ కళ్యాణం, శ్రీ సువర్చలాంజనేయ కళ్యాణంలు నిర్వహించనున్నారు. ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

## బుగ్గ ఆలయాన్ని పరిరక్షించండి

- టిటిడి అధికారులకు రిటైర్డ్ టీచర్ రఘునాథ ఆచారి విజ్ఞప్తి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఎంతో పవిత్రమైన, పురాతనమైన నగరి మండంలోని టీటీడీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుగ్గ ఆలయంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టి బుగ్గ ఆలయాన్ని పరిరక్షించాలని నింద్ర మండలం, నెట్టేరి గ్రామానికి చెందిన భక్తుడు, రిటైర్డ్ టీచర్ సి.రఘునాథ ఆచారి టిటిడి అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బుగ్గ ఆలయంలోని శివుడిని దర్శించుకునేందుకు ప్రతి రోజు ఏడు మైళ్ళు నడిచి ఆలయానికి వెళుతుంటానని తెలిపారు. అయితే అక్కడ ఆలయానికి విచ్చేసే భక్తుల పట్ల ఆలయ అర్చకుడు కుప్పయ్య హేళనగా మాట్లాడుతూ తూలనాడడం ఆనవాయితీగా పెట్టుకున్నారన్నారు. అర్చకుడికి కాలు విరిగి సుమారు నాలుగు నెలలుగా విధులకు హాజరు కాకుండా ఎలాంటి మెడికల్ సెలవు లేకుండా తన ఇంటి వద్దకే హాజరు పట్టీ తెప్పించి డ్యూటీకి హాజరైనట్లు సంతకాలు చేసి జీతం తీసుకుంటున్నారని ఆరోపించారు. భక్తులు ఆలయానికి అందించే విరాళానికి కూడా రసీదు ఇవ్వకుండా ఆ సొమ్ములు ఆలయానికి ఖర్చు చేయకుండా స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. తాను స్వామికి అభిషేకం కోసం రూ.2,500లు ఇచ్చినా సంబంధిత రసీదు ఇవ్వకుండా, స్వామివారికి అభిషేకం చేయకుండా ఆయన తన సొంతనికి వాడుకున్నారని తెలిపారు. ఈ విషయమై అడిగితే తనను బూతులు తిడుతూ అక్కడి నుంచి తరిమి వేశారని వా పో య ా ర ు. అంతేకాక ఆలయం వద్ద టాయిలెట్లు శుభ్రం చేసే కార్మికుడు నాగయ్యకు జీతంగా ఆయన అకౌంట్లో పది వేలు పడితే మరుసటి రోజే తన మనుషులను నాగయ్య ఇంటికి పంపి జీతం డబ్బులలో రూ.5 వేలు లాగేసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతధికారులకు చెప్పాలని వెళ్లినా తనను అధికారులను కలవనీయకుండా పంపి వేస్తున్నారని పేర్కొన్నారు. బుగ్గ ఆలయంలో జరుగుతున్న అన్యాయంపై విచారణ చేపట్టి బుగ్గ ఆలయాన్ని కాపాడాలని ఆయన కోరారు. గతంలో టిటిడి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రోజురోజుకి కుప్పయ్య ఆగడాలతో ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని, భక్తులతో అమరయాదుగా ప్రవర్తించి వాళ్ళని అవహేళన చేస్తున్నారన్నారు. టిటిడి ఈవో, ఉన్నతాధికారులు స్పందించి ఆలయాన్ని పరిరక్షించి కుప్పయ్యను విధులు నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.




## లోన్ ఆప్ వేధింపులు-ప్రాణం పోయాక స్పందిస్తారా?

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** చౌడేపల్లి కి చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్తకు లోన్ ఆప్ వేధింపులు తప్పలేదు.ఆయన సైబర్ క్రైం కు ఆన్ లైన్లో పిర్యాదు చేయడం జరిగింది.ఐతే అందులో కొన్ని పాకిస్తాన్ కు చెందిన నెంబర్లు కాగా కొన్ని మన భారత దేశానికి చెందిన నెంబర్లు.ఇలాంటి ఫోన్ ఆప్ వేధింపుల వలన చాలా మంది ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.ఐతే దీనికి పోలీసులు పేక్షక పాత్ర పోషిస్తున్నారే తప్ప ఏమి చేయడం లేదు.ఈ మధ్య కాలం లో తూర్పు గోదావరి జిల్లా లో లోన్ ఆప్ వేధింపుల వల్ల ఒక ఇంజనీరింగ్ విద్యార్థి చనిపోయాడని ఆపరేషన్ లోన్ ఆప్ చేసిన పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. అదేపని మిగతా పోలీసులు ఎందుకు చేయడం లేదు.లోన్ ఆప్ ల వలన ఇలా ప్రజలు మోసపోవాల్సిందేనా ? లోన్ ఆప్ వేధింపులకు వాట్సప్ కాల్ వస్తుంది,లేదా మామూలు కాల్ వస్తుంది.ఏయే నెంబర్లనుండి ఐతే ఫోన్లు వస్తున్నాయో వాటిని లైవ్ లోకేషన్ ట్రేస్ చేయండి.ఎందుకు పట్టుకోబడదో చూద్దాం,కొన్ని నెంబర్లు ఒరిస్సా,ఉత్తర ప్రదేశ్, నోయిడా, డిల్లీ తదితర ప్రాంతాల నుండి వస్తున్నాయి.ఎందుకు వీటిని ట్రేస్ చేయకూడదు.సైబర్ క్రైం లో పిర్యాదు చేస్తే వాళ్ళుకూడా నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారు.ఎందుకు?అంటే ఈ లోన్ తెలిసో,తెలియకనో లోన్ తీసుకున్నారు.కాబట్టి వెంటనే చిత్తూరు జిల్లా పోలీసులు 0674 676 7248, 0607 795 6381, 0124 656 9500, 0935 541 2427ఈ నెంబర్లను ట్రేస్ చేయండి.

